


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 67 | కర్నూలు | బుధవారం 15-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

**తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం**

**భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు**



అమరావతి,ఏప్రిల్14(శ్రీచక్ర) రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

**చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం**

**దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్14(శ్రీచక్ర) : రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

**గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు**

**ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి**

అమరావతి,ఏప్రిల్14 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది.

## సౌరశక్తితో విద్యుత్ ఆదా

**ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది**

**స్పీకర్ అయ్యన్న పాత్రుడు**




అనకాపల్లి,ఏప్రిల్14(శ్రీచక్ర) : సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.

## నారీశక్తికి మద్దతు ఇవ్వండి

**పార్టీ అధ్యక్షులకు సిఎం చంద్రబాబు లేఖ**

అమరావతి,ఏప్రిల్14 (శ్రీచక్ర) :మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు కోరుతూ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు తదితర నాయకులకు ముఖ్యమంత్రి లేఖలు వంపారు. మహిళలకు పార్లవెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర వోదీ సంకల్పాన్ని



బలపరుద్దామని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

**షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి**

**ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**




అమరావతి,ఏప్రిల్14 (శ్రీచక్ర) జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు.

## నాతవరంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి**

అనకాపల్లి,ఏప్రిల్14(శ్రీచక్ర) : నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు



అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# నెక్ట్స్ ఏంటీ...

ఇస్లామాబాద్‌లో జరిగిన అమెరికా?ఇరాన్ చర్చలు ఏ ఒప్పందం లేకుండానే ముగియడంతో, రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక శాంతి సాధ్యమా అనే ప్రశ్నలు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మరోసారి ఇరాన్‌లోని అణు మౌలిక సదుపాయాలపై దాడులకు తెగబడే ప్రమాదం ఉంది. అదే జరిగితే యుద్ధం మరింత తీవ్రతరం అవుతుంది. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం కాకపోతే.. చమురు రవాణా నిలిచిపోయి ఇంధనం ధరలు భారీగా పెరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. యుద్ధం పూర్తి స్థాయికి చేరడం, ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇస్లామాబాద్ చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. అయితే చర్చల్లో మధ్యవర్తి పాత్ర పోషిస్తున్న పాకిస్థాన్.. పూర్తి స్థాయి యుద్ధం జరగకుండా తన వంతు ప్రయత్నాలు చేయొచ్చు. వాస్తవానికి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తోంది ఇస్లామాబాద్ అయినప్పటికీ.. తెర వెనుక చక్రం తిప్పుతోంది చైనానే అని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ యుద్ధం వల్ల చైనాకు కొన్ని లాభాలు ఉన్నప్పటికీ.. దాడులు తీవ్రమైతే మాత్రం బీజింగ్‌కు ఆర్థికంగా భారీ నష్టాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. దీంతో యుద్ధం తీవ్రతరం కాకుండా చూడటానికి చైనాతోపాటు రష్యా ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్రను పాకిస్థాన్ పోషించడంతో.. ఆ దేశ ప్రతిష్ఠ పెరిగిందని.. విశ్వగురువుగా చెప్పుకొనే మోదీ మాత్రం సైలెంట్ అయిపోయారని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. భారత్ ఏకాకిగా మారితే.. పాకిస్థాన్ అందరి ప్రశంసలు పొందుతోందనే విమర్శలు వచ్చాయి. అయితే ట్రంప్ మొండి వైఖరి గురించి భారత్‌కు బాగా తెలుసు. అమెరికా అధ్యక్షుడి చేతిలో పాక్ పాలకులు కీలుబొమ్మగా మారిన వైనం కూడా అందరికీ తెలుసు. మరోవైపు తమ అగ్రనేతలను కోల్పోవడంతో ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. అణు కార్యక్రమం నుంచి పూర్తిగా వైదొలగడానికి ఇరాన్ ఏమాత్రం సుముఖంగా లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 140 కోట్ల మందికిపైగా ఉన్న తమ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మోదీ సర్కారుపై ఉంది. ఇదే భారత ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కూడా. అదే సమయంలో యుద్ధం వల్ల తలెత్తే నష్టాలు కూడా భారత్‌కు బాగా తెలుసు. అందుకే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా, ఇరాన్‌లను పదే పదే కోరింది. కానీ తన ప్రయోజనాలు, ఇరు వర్గాల మొండి వైఖరి, తెర వెనుక చైనా పాత్రను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తిత్వం వహించడానికి భారత్ ముందుకు రాలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం వస్తే మాత్రం భారత్ మరింత చొరవ తీసుకునే అవకాశం లేకపోలేదు. పాకిస్తాన్ ప్రభుత్వ అధికారులు చర్చలకు ముందు ఆశాజనక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల కంటే భిన్నంగా తమపై రెండు పక్షాలకూ నమ్మకం ఉందని అన్నారు. అమెరికా ప్రతినిధి బృందం నాయకుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఆశావహంగా ఉన్నప్పటికీ, ఆదివారం రాత్రి వరకు జరిగిన చర్చల అనంతరం, ఎటువంటి ఒప్పందం కుదరలేదని ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు 1979 విప్లవం తర్వాత ఇరాన్?అమెరికా మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు"అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఎప్పుడూ కఠినమైన భాషను ఉపయోగించారు. ఇరాన్ ఓడిపోయిందని, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ అన్నారు. వాన్స్ కూడా అదే తరహాలో "తెహ్రాన్ మా షరతులకు అంగీకరించాలి" అని అన్నారు. ఎందుకంటే సంఖ్యలను పరిశీలిస్తే, ఇరాన్ గణనీయంగా సైనికులను కోల్పోయింది. వారి అగ్రనేతలు పలువురు హత్యకు గురయ్యారు'' అని లీస్ అన్నారు. అయితే ఇరాన్ అలాంటి హెచ్చరికలకు లొంగే అవకాశం చాలా తక్కువని, లొంగిపోయేందుకు సిద్ధపడి ఇస్లామాబాద్ చర్చలకు రాలేదని దూసెట్ చెబుతున్నారు. తాను ఈ యుద్ధంలో ఓడిపోయాననుకుని ఇస్లామాబాద్‌కు రాలేదు, నిజానికి తాను గెలుస్తున్నానని ఇరాన్ భావిస్తోంది. తనకు బలమైన స్థానం ఉందని నమ్ముతోంది. ఇంకా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. హోర్ముజ్ జలసంధిని కూడా వ్యూహాత్మకంగా ఉపయోగించగలిగింది'' అని లీస్ వివరించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల నుంచి కొన్ని సానుకూల సంకేతాలు ఉన్నాయని బ్రిటన్ మాజీ ఇరాన్ రాయబారి నికోలస్ హాప్టన్ భావిస్తున్నారు."రెండు పక్షాలు ఈ చర్చలను నిర్మాణాత్మకంగా నిర్వహించినట్టుగా కనిపిస్తోంది. రోజులో చాలా సేపు చర్చించారు. ఆ చర్చల్లో సాంకేతిక వివరాలు, అలాగే సాధారణ అంశాలపై కూడా లోతైన చర్చలు జరిగాయి" అని ఆయన అన్నారు. ఇస్లామాబాద్‌లో ''గరిష్ఠ డిమాండ్లు'' పెట్టుకున్నప్పటికీ, వాటి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరుగుతాయని రెండు పక్షాలు భావిస్తున్నట్టుగా ఆయన చెబుతున్నారు."చివరికి ఒప్పందం అంటూ కుదిరితే, అది 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కుదుర్చుకున్న ఒప్పందం కంటే కూడా మరింత సంక్లిష్టంగా, కొత్త అంశాలతో ఉండే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ దఫా చర్చల్లో ఇరాన్ విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని విమర్శిస్తూ, ఇంకా మరిన్ని చర్చలకు అవకాశం ఉందని ఈ చర్చల్లో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధి బృందం అధిపతి మొహమ్మద్ గాలిబాఫ్ ట్వీట్ చేసినట్టు నాజీ రాశారు. అలాగే ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య పాకిస్తాన్ ద్వారా పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం లభించింది. అయితే వీటిని అధికారికంగా అమెరికా లేదా ఇరాన్ ధ్రువీకరించలేదు. ప్రస్తుతం వాషింగ్టన్ నుంచి వెంటనే ఉద్రిక్తతలు పెరుగుతాయా అనే ప్రశ్నకు కొంతమంది నిపుణులు లేదు అని సమాధానమిస్తున్నారు.

# సనాతన ధర్మ రక్షణతోనే ప్రపంచశాంతి

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**
**ఐనకల్లులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





ఆస్పరి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): సనాతన ధర్మ రక్షణతోనే ప్రపంచశాంతి కలుగుతుందని, తరతరాలనుండి సర్వేజనా సుఖినోభవంతు అనే ధ్యేయవాఖ్యమే సనాతన ధర్మంయొక్క మూలసిద్ధాంతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడికర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ఆస్పరి మండలం, ఐనకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం కె. శివాజీరావు ఉపన్యశించారు. భజన మండలి అధ్యక్షులు కె. రామచంద్రాచారి, హార్మోనిష్టు యు. వీరేశ్, తబలిష్టు బి. ఉరుకుందు, యు. పవన్ కుమార్, గ్రామ పెద్దలు బోయ గోవిందు, నాగన్న, వెంకటేశ్, రామాంజనేయులు, తలారి వీరసేను, వి.నాగన్న, తిక్కస్వామి, కె. రామచంద్ర, పవన్, యు. సుధాకర్, యు. రంగన్న, యు. కృష్ణమూర్తి, ఫోటో గ్రాఫర్ ఆదినారాయణ, మల్లన్నతోపాటు భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. భక్తాదులందరికీ గోవింద నామాలు, హనుమాన్ చాలీసా, శ్రీ రామ నామాలు కార్డులు పంచారు.

## బైక్ ప్రమాదంలో కొప్పుల కదిరప్ప మృతి



తిరుపతి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): కడప నగరం యం. జె. కుంట, అంబేద్కర్ భవన్ శివాలయం దగ్గర నివాసం ఉంటున్న కొప్పుల కదిరిప్ప ఏప్రిల్ 11 వ తేది శనివా రం సాయంత్రం శివాలయం పక్కన కెనరా బ్యాంక్ దగ్గర బైక్ ప్రమాద నికి గురి అయ్యారు. అదే రోజు సాయంత్రం కడప రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎం. ఎల్. సి చేశారు. మెరుగైన వైద్యం కోసం 12 వ తిరుపతి రూయ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సరైన వైద్యం అందక 14 ఏప్రిల్ మంగళవారం సాయంత్రం 4: 26 నిముషాలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొప్పుల కదిరప్పకు ముగ్గురు కుమారులు కె. ఆదినారాయణ, కె. విజయ్ కుమార్, కె. రవిబాబు ఉన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తి దాయకం అంబేద్కర్ జీవితం

మొగుళ్ళపల్లి , మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ ఎం సురేష్ మాట్లాడుతూ దేశ ప్రజల జీవితాల్లో వెలుగు నింపి దేశ చరిత్రను తిరగరాసిన మహోన్నత వ్యక్తి సంఘసంస్కర్త అంటరాని తనం అస్పృశ్యత కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల విజయ– రవీందర్ చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ మాజీ సంపెల్లి నరసింగరావు నాయకులు మండల అధికారులు అంబేద్కర్ యువజన సంఘం, గుడిమల్ల రమేష్, దొమ్మేటి రవి, హర్ష మహేష్

# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యవసరం

**భవన నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ అనుమతులు తప్పనిసరి**
**అగ్నిమాపక వారోత్సవాల ద్వారా భద్రతపై చైతన్యం**
**అప్రమత్తతతోనే ప్రాణ–ఆస్తి నష్టం నివారణ**
**గృహాల్లో విద్యుత్, గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు అవసరం**
**మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**





నంద్యాల, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని అగ్నిమాపక దళ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్, సహాయ ఫైర్ అధికారి రఘునాథ్, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి అండ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ దృష్ట్యా అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించడం తో పాటు, పరికరాల సరైన వినియోగంపై శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.× ×పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో మాక్ డ్రిల్స్ మరియు అవగాహన ర్యాలీలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించాలన్నారు. "అగ్ని ప్రమాదాలను ముందుగానే నివారించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా నగరాల్లో నిర్మాణమవుతున్న భారీ భవనాలకు అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ సులభంగా తిరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్లు) ఏర్పాటు చేయడం కూడా తప్పనిసరి అన్నారు. అదేవిధంగా టపాకాయల గోదాములు నిర్వహించే వారు చట్టబద్ధమైన లైసెన్సులు కలిగి ఉన్నారా అనే అంశాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలైన బండి ఆత్మకూరు, మహానంది, శ్రీశైలం ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "సురక్షిత పాఠశాలలు – సురక్షిత ఆసుపత్రులు – అగ్ని ప్రమాదాలపై అప్రమత్తమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంట్లో విద్యుత్ వైర్లింగ్, గ్యాస్ స్టవ్ వినియోగం, సిలిండర్ నిర్వహణ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, పిల్లలను అగ్గిపెట్టెలు, బాణసంచా వంటి ప్రమాదకర వస్తువుల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఇటీవల ఏసీలు, ఫ్రిజ్‌లు పేలిపోవడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. సిలిండర్ వినియోగం అనంతరం రెగ్యులేటర్‌ను తప్పనిసరిగా ఆపడం, పరికరాలను సమయానికి సర్వీస్ చేయించడం వంటి సాధారణ జాగ్రత్తలు ప్రాణాలను రక్షించగలవని తెలిపారు. గతంలో నంద్యాల రూరల్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన ప్రాణనష్టాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ అప్రమత్తత ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ చర్యలపై ప్రతినెల సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా ఉరుములు, పిడుగులు వంటి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. అగ్ని మాపక శాఖ సిబ్బంది సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. అంతకుముందు అగ్ని బాపక శాఖ సేఫ్టీ పరికరాలను మంత్రి, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి

**నంద్యాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**
**సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ మార్గమే ఆదర్శం**
**అంబేద్కర్ జయంతిని ఐక్యంగా జరుపుకోవాలి**
**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**





నంద్యాల, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తదితరులు ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతోత్సవ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ యాఖ ఎం.జావలి ఆల్ఫోన్స్, అన్ని సంఘాల నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగస్వామి, దండు వీరయ్య, డివియంసి సభ్యులు నాగభూషణం, డా. బాలస్వామి, కె. చిన్న వెంకటస్వామి, బాలునాయక్, వెంకటసుబ్బయ్య, త్యాగరాజన్, చెన్నమ్మ, లక్ష్మి, శ్రీనివాసులు, రామచంద్రుడు, సుధాకర్, బాబురావు,శ్రీరాములు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవకంమని తెలిపారు. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి నంద్యాలలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ భవనం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సందేశం విస్తృతంగా వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెలలో బాబూ జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే మరియు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ గారి స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిందని, ఆయన ప్రజల అభ్యున్నతి, దేశాభివృద్ధి, సమానత్వ సాధన కోసం చేసిన అపారమైన కృషి అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాలకన్నా ప్రజా సంక్షేమమే ముఖ్యమనే సిద్ధాంతంతో ఆయన జీవితం నడిచిందని కొనియాడారు. అంబేద్కర్ గారు చిన్నతనంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ, ఉన్నత విద్యను సాధించి గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తుచేస్తూ, నేటి యువత కూడా విద్యను ఆయుధంగా తీసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. లా, ఎకనామిక్స్, ఫిలాసఫీ, సోషియాలజీ వంటి అనేక రంగాల్లో ఆయన విశిష్ట పాండిత్యం కలిగిన మహనీయుడని, పుస్తకాలు మరియు పత్రికల ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఏడు అంబేద్కర్ గురుకులాలు, 38 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువుల పట్ల అంబేద్కర్ గారికి ఉన్న గౌరవం అపారమని, తన గురువు పేరునే తన పేరుగా పెట్టుకోవడం ద్వారా గురుభక్తిని చాటుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖ4' కాన్సెప్ట్ ద్వారా పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించి అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. మనమందరం ఒకటిగా, టీమ్ స్పిరిట్‌తో పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలమని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఈ ప్రదేశాన్ని ప్రజలే స్వయంగా ఎంచుకోవడం ఆనందకరమని, మున్సిపల్ యంత్రాంగం సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణంపై మాట్లాడుతూ, ప్రస్తుత భవనం నాణ్యత తక్కువగా ఉండటంతో మరమ్మత్తులు చేపట్టామని, భవిష్యత్తులో పెద్ద సమావేశాలకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పీవీ నగర్‌లో కొంత భూమి అందుబాటులో ఉందని, ప్రజలు సూచించిన ప్రత్యామ్నాయ స్థలాలను రెవెన్యూ శాఖ ద్వారా పరిశీలించి, భూసేకరణ అనంతరం ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు.

## మాధవరం పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ జయంతి



మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) : మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్ లో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మంత్రాలయం ,ఏప్రిల్ 14,(శ్రీచక్ర) : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం దళిత సంఘాల , ప్రజాసంఘాలు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్. బి.ఆర్ అంబెద్కర్ 135వ జయంతి వేడుకలకు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి తో కలిసి విచ్చేశారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత సంఘాలు ప్రజా సంఘాల్లో శాలువా కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. వారితోపాటు మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి హనుమన్న , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర ఎంపీటీసీ వెంకటేష్ శెట్టి వైఎస్సార్ సీపీ నాయకులు బొంబాయి శివ దళిత సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు,





ఎమ్మిగనూరు,ఏప్రిల్, 14( శ్రీ చక్ర ): ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ డ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, దళితులు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని విశ్వసించి, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఎంపికై ఇంటర్వ్యూ లేఖ పొందిన ఈ. లింగన్న ని ఎమ్మెల్యే బివి.సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్ మరియు డైరెక్టర్, దళిత నాయకులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ మరియు డైరెక్టర్లు, టి4 మార్గదర్శకులు, బీజేపీ మరియు జనసేన నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### -ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి






మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో జైభీమ్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిక్కం జానయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్ , వైసీపీ నాయకులు జక్కయ్య , మారెప్ప ,తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హాజరయ్యారు. ముందుగా రామచంద్ర నగర్ లోని సీఎస్ఐ చర్చి నుండి ప్రత్యేక వాహనంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పిల్లలు నృత్యాలు , డిజి సౌండ్ తో రాఘవేంద్ర కూడలి మీదుగా మఠం ముఖద్వారం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఊరేగించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసి సభ వేదికపై వారు మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్పేదలపాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా ఆదక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్ అని , అణగారిన వర్గాల హక్కుల సాధనకోసం అలుపెరుగక పోరాడిన యోధుడు చట్ట సభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, అతీత శక్తి ఒక ఉద్యమం, సామాజిక సమానత్వంఅంటరానితనం అనే మహమ్మారిని భారత సమాజం నుండి పారద్రోలడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ భీమరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ పులకుక్క రాఘవేంద్ర తదితర నాయకులు, అన్ని ప్రజాసంఘాల నాయకులు , ఏపీ ఎమ్మార్పీఎస్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీ అంబేద్కర్ యువజన సమితి , తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత కు ఆదర్శం డాక్టర్. బి.ఆర్ అంబెద్కర్ మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్ . రాఘవేంద్ర రెడ్డి





మంత్రాలయం ,ఏప్రిల్ 14,(శ్రీచక్ర) : నేటి యువత కు డాక్టర్ .బి. ఆర్ అంబేద్కర్ ఆదర్శమని మంత్రాలయం ప ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లో ప్రజాసంఘాలు అధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్. బి. ఆర్ అంబెద్కర్ 135వ జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా డాక్టర్. బి. ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. నందదమూరి తారకరామారావు తెలుగు ఆత్మగౌరవం కోసం పోరాడుతూ, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ రోజు కూడా తెలుగు దేశం పార్టీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. సమాన అవకాశాలు, విద్య, ఉపాధి ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రంలో సమానత్వం, సామాజిక న్యాయం బలోపేతం అవుతున్నాయని తెలిపారు. అలాగే యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ యువతలో స్ఫూర్తిని నింపుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు×.డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం చేసిన సేవలు అమూల్యమని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ముఖ్యంగా యువత ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు ప్రజాసంఘాలు నాయకులు టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు నాయకులు , అంబెద్కర్ యుత్ సభ్యులు , ఎస్ఐ మల్లికార్జున కూటమి పార్టీ నాయకులు వరదరాజు , బోయ వెంకటేష్ ,కమ్మసాలి నరసింహ , మద్రి శివ కుమార్ , రాజన్న , కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రాజేష్ నాయుడు కుటుంబానికి అండగా ఉంటాం

**కుటుంబ సభ్యున్ని కోల్పోయాం అని కన్నీళ్లు పెట్టిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**ఈ రోడ్డు ప్రమాదంలో నమ్మకస్తుడిని కోల్పోయాం అన్న భాధగా ఉంది- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**





కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పి ఏ గా గత 20 ఏళ్లుగా ఉంటున్న రాజేష్ నాయుడు (39) సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి డ్రైవర్ బ్రహ్మంకు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బైరెడ్డి పి ఏ రాజేష్ నాయుడు, బైరెడ్డి డ్రైవర్ బ్రహ్మంలు సోమవారం మోటార్ బైక్ పై రాజేష్ నాయుడు అమ్మమ్మ (అవ్వ గారి ఊరు) గూడూరు గ్రామం లోని జాతరకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 11.20 గంటల సమయంలో కె. నాగలాపురం గ్రామంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద మోటారు బైక్ స్లో చేయడం, అప్పటికే వెనుక లోడ్ తో కర్నూలు వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి మోటారు బైక్ ను ఢీ కొట్టడం వల్ల ఇద్దరు క్రింద పడడం, బ్రహ్మం ఒక వైపు క్రింద పడగా, రాజేష్ నాయుడు లారీ క్రింద పడడం వల్ల అక్కడికక్కడే మృతి చెందారు. సి. బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన రాజేష్ నాయుడు పాత్రికేయుడుగా పనిచేస్తూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి నమ్మకస్తుడిగా మారి, విలేకరి వృత్తి మానుకొని బైరెడ్డి పి ఏ గా ఉంటున్నారు. రోడ్డు ప్రమాదం తెలుసుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీవ్ర ఆందోళనకు గురై ఉటా ఉటినా ఢిల్లీ నుంచి వచ్చి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన రాజేష్ నాయుడు భార్య, ఇద్దరు పిల్లలను అతుక్కొని కన్నీళ్లు పెట్టి మీకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా కుటుంబంతో కలిసి ప్రయాణిస్తూ, నాన్నకు నాకు చేదోడువాదోడుగా ఉంటున్న రాజేష్ నాయుడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మనలను విడిచి వెళ్లిపోయారన్న వార్త నన్నెంతో కలచివేసిందని, ఈ లోటు మాటల్లో చెప్పలేనిదని, ఇది నా కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్లే ఉందని, ఆయన లోటు ఎప్పటికీ భర్తీ కాలేనిదని, దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ? వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.మంచి నమ్మకస్తుడిని – మాజీ ఎమ్మెల్యే బైరెడ్డిగత 20 ఏళ్లుగా తనకు పి ఏ గా పనిచేస్తూ తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మంచిగా, అత్యంత నమ్మకంగా రాజేష్ నాయుడు ఉండేవారని, నాయుడు మరణం ఎంతో భాధేస్తోందని, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, వారిని తాము ఆధుకుంటామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి భరోసా ఇచ్చారు. రాత్రి వేళల్లో బైక్ ప్రయాణం మంచిది కాదని తాను పదే పదే చెప్పేవారమని, తనను, తన కుటుంబాన్ని ఈ ప్రమాద సంఘటన తీవ్ర కలిసి వేసిందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మృతుడు రాజేష్ నాయుడు సమీప బంధువు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు కూడా ఆసుపత్రి వద్ద నాయుడు పార్థివదేహానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట వెళ్లి నివాళులు అర్పించారు.

# కేబిఆర్ బార్ వద్ద జరిగిన గొడవలో మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): గత నెల 3 తేదీన రాగమయూరి కమర్షియల్ స్ట్రీట్ లో గల కేబీఆర్ బార్ నందు పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ 3 వ ఇయర్ స్టూడెంట్ జాన్ వేస్లీ చనిపోవడం జరిగింది. ఇందులో సుమారు 15 మంది మిత్రులు ఐఃఖీ బార్ నందు 25.3.2026 రాత్రి 9 గంటల సమయం లో రాఘవేంద్ర అతని మిత్రులకు మధ్య ఉన్న మనస్పర్థలు కారణంగా మద్యం సేవించి బార్ నుండి బయటికి వచ్చిన తర్వాత జరిగిన గొడవలో రాఘవేంద్ర అతని మిత్రులు కలిసి జాన్ వేస్లీ, అతని స్నేహితులైన ప్రవీణ్, నితీజ్ లను చేతులతోను పైప్ లతో కొత్తగా ప్రాణభయం తో వేస్లీ హైవే వైపు పారిపోగా, నిందితులు అతన్ని వెంబదించడం తో హైవే దాటుతూ ఒక బోలెరో వాహనం ఢీ కొట్టగా, వేస్లీ కి తీవ్రగాయాలు కలిగి కర్నూల్ ప్రభుత్వ ఆసువత్రి లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. దీనిపై నమోదైన కల్పబుల్ హోమిసైడ్ , ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు పరచి, ధర్యాప్తు అధికారైనా శ్రీ ఉపేంద్ర బాబు డీస్పీ, 4బిష్ట్ర టౌన్ సీఐ విక్రమ్ సింహ, ఎస్ ఐ చంద్ర శేఖర్ మరియు సిబ్బంది సహాయంతో నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ల సహాయంతో గుర్తించి ఈరోజున మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద రాఘవేంద్ర, శశిధర్, సందీప్, జితేంద్ర, వర్ధన్ లను 31.3.2026 ఐ అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడమైనది. ఇందులో ఫుటేజ్ ల ఆధారంగా మరి కొంత మంది నిందితులను గుర్తించి ఈరోజున రాజీవ్ నగర్ శాంతిరాజు రెడ్డి ని మరియు తులాసాపురం శ్రీకాంత్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడమైనది. మరి కొంత మంది భాద్యులను కూడా అరెస్ట్ చెయ్యాల్సి ఉంది.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్.బిఆర్. అంబేద్కర్,

ఎమ్మిగనూరు, ఏప్రిల్ ,14 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని ఏపి ఎన్జీఓస్ కార్యాలయ ఆవరణలోని రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మరియు తాలుకా జెఎస్పి ప్రధాన నాయకులు బి.సి. నాగరాజు అధ్యక్షతన డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ నేడు ఈ నవయుగ సమాజంలో అన్ని సామాజిక వర్గాలకు చెందినవారు ఎటువంటి వివక్షత లేకుండా సమ,సమానంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, పథకాలు, సంక్షేమాభివృద్ధి, హక్కులు, రాయితీ,రిజర్వేషన్లుసంపూర్ణంగాపొందగలుగుతు న్నారంటే అది కేవలం ఆనాడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం డాక్టర్.బిఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనే పీఠిక ద్వారా నే అని ఇక్కడ అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే చెందిన వారు కాదని ఆయన యావత్ భారతదేశంలోని అన్ని కుల, మత, వర్ణ, వర్గాలకు చెందిన వారని పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ శుభదినం మనమందరం కలిసికట్టుగా ఆయనను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం నాయకులు శాకం వెంకటేశ్, ఎం. రామకృష్ణ, రామకృష్ణ రెడ్డి, పెద్దయ్య, గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## మాచాని సోమప్ప జెడ్పీ (బాలికల) హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బీవీ.,






ఎమ్మిగనూరు,ఏప్రిల్ ,14 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు మాచాని సోమప్ప జెడ్పీ గర్ల్స్ హై స్కూల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సేవామూర్తి, ఎంజీ చారిటీస్ చైర్మన్ మచాని రామన్న రమేష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మౌలిక వసతుల అభివృద్ధి అవసరాలను వివరించారు. దీనికి స్పందించిన మాచాని రామన్న రమేష్,ఖ4 మార్గదర్శకులు కార్యక్రమం కింద తరగతి గదుల నిర్మాణానికి ముందుకు వచ్చి అంగీకరించారు.అలాగే పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రత సరిగా లేకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి వెంటనే శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ ఏఈ, ఎంఈఓ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





కల్లూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 33వ వార్డు నందు మాజీ కార్పొరేటర్ నరసింహులు, గట్టు మునుస్వామి, రెడ్డిపోగు అంజి, మైతాపు పెద్దన్న మరియు పాలకొలను రమేష్ గార్ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ఆయన సమాజానికి అందించారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో అసమానతలను తొలగించవచ్చని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అంబేద్కర్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందని,ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

## భీమేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం.

రామచంద్రపురం, ఏప్రిల్ 14( శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీభీమేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ కు కాకినాడ వాస్తవ్యులు కట్టా గాలేశ్వరరావు భారీ విరాళం అందించారు.ఈమేరకు మంగు శ్రీమాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్ కు లక్షా,ఒక వెయ్యి 150 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాత గాలేశ్వరరావు కి ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణ కారిణి అల్లు వెంకట దుర్గ భవాని స్వామివారి ఫొటో, ప్రసాదం అందచేసారు



# ఆధునిక వైద్య సేవలు అందిచడం మా ప్రభుత్వం ధ్యేయం

**కర్నూలు మెడికల్ కాలేజీలో ఆధునిక వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం**

**కర్నూలు "సూపర్ సిక్స్" లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి**

**పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా**





కర్నూలు, ఏప్రిల్,14 (శ్రీచక్ర): ఆధునిక వైద్య సేవలు అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా వీడిఆర్ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం సందర్భంగా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీలో అత్యాధునిక సదుపాయాలతో రూ 66 లక్షలు ఖర్చుతో నిర్మించిన వి.ఆర్.డి.ఎల్ (ఎఖీఆఐ) ల్యాబ్ భవనం ను మంత్రి టి జి భరత్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ల్యాబ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతున్నది ఎన్డీయే ప్రభుత్వంతోనేనని పేర్కొన్నారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఇప్పటికే రోగులకు అందిస్తున్న మంచి సేవల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుందని సిబ్బంది ని అభినందించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆస్పత్రిలో సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి ముఖ్యంగా రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాల ఏర్పాటు చేయనున్నట్లు, ప్రమాదకర స్థితిలో ఉన్న 21 భవనాల స్లాబ్‌లను బలపరచే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మెడికల్ కాలేజీలో 70 సెంట్ల స్థలం లో విదేశాల్లో ఉన్న డాక్టర్ ల నిధులు రూ 50 కోట్ల వ్యయంతో ఆధునిక నాలెడ్జ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా వసతులు కల్పించడం ద్వారా వైద్య రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కర్నూలు సూపర్ సిక్స్ లో భాగంగా ఒకటి అయిన ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని మంత్రి భరత్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కర్నూలు ఆసుపత్రిని రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... కర్నూలు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రిగా గుర్తింపు పొందిందన్నారు. రోజు వారీగా వేలాది మంది రోగులు ఈ ఆసుపత్రిని ఆశ్రయించడం ద్వారా ఇక్కడి వైద్య సేవల ప్రాముఖ్యత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల ఎంపీతో జరిగిన చర్చలో, కర్నూలు ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక రోగులు వచ్చే ప్రధాన ఆసుపత్రిగా అభివర్ణించారని, ఇక్కడి వైద్యులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, మంత్రి సహకారంతో భూమి పూజ చేసిన ఆరు నెలలలోనే వి.ఆర్.డి.ఎల్ (ఎఖీఆఐ) ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరమని తెలిపారు. ఇది వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతుందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు నిర్లక్ష్యం పాలయ్యాయని, ప్రారంభించిన పనులు నిర్ణీత గడువులో పూర్తికాలేదని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి టి.జీ భరత్ గుప్తా నాయకత్వంలో మరియు ఎంపీగా తాను పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేశామని తెలిపారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో వెంటిలేటర్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం ఎం పి నిధుల తో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేవలం కర్నూలు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. గతంలో నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఐడిసి అధికారులకు సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజ్ సమీపంలో సంవత్సరాలుగా ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌ను మంత్రి సహకారంతో తొలగించడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలిగామని తెలిపారు. అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కర్నూలు జనరల్ ఆసుపత్రి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రిగారి హస్తాలతో భూమి పూజ జరుపుకున్న తరువాత భవనం నిర్మాణం వారి సహాయంతో త్వరగా పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామని తెలియజేశారు.ల్యాబ్ ఇన్చార్జ్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ భవనాన్ని పూర్తిగా స్టెరైజ్ చేసి భారీ లాబ్ పరికరాలను ఇందులోకి తీసుకొని వచ్చి మూడు నెలల్లోగా అన్ని సమకూర్చుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ,జి జి హెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి , డాక్టర్ హరి చరణ్,వి డి ఆర్ ఎల్ ల్యాబ్ ఇంచార్జి డాక్టర్ రేణుకా దేవి, హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్,రీజినల్ ఐ హాస్పిటల్ సూపర్డెంట్ సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ యూనిట్ డాక్టర్ ప్రకాష్, న్యూమరాలజీ వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు ఇందిర,చిరంజీవులు, జయరాం రెడ్డి పాల్గొన్నారు

# ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**జిల్లాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా**







కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ అందించిన శక్తివంతమైన రాజ్యాంగం వల్లే దేశం అత్యున్నత స్థాయిలో, ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్నామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇవ్వడంలో, సమాన హక్కులు ఇవ్వడంలో, చట్టం ముందు అందరూ సమానమే అనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆ కాలంలోనే కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి పెద్ద విశ్వవిద్యాలయాల్లో చదివి వచ్చారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు.. అందరికీ సమాన హక్కులు, రాజ్యాంగ ఫలాలు దక్కాలని కృషి చేశారన్నారు. ఆయన పాటించిన సిద్ధాంతాలను మనం అనుసరించాలని, అప్పుడే మనకు గుర్తింపు, ప్రజల్లో సానుకూలత ఉంటుందన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే కర్నూలులోని ఓర్వకల్లులో పరిశ్రమల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, దీనివల్ల చదువుకున్న యువతకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఈరోజు మేము మౌర్య ఇన్ లోని పర్నియా ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఈ పవిత్రమైన రోజున ఉద్యోగాలు పొందితే అది వారి జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కృషి చేస్తోందన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి ఈ రోజు ఒక ఎంపీ హోదాలో ఈ స్టేజీ మీద కూర్చుని మాట్లాడుతున్నానంటే, అది కేవలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం యొక్క గొప్పతనమే అన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న కుల వివక్ష, అంటరానితనం వంటి అనేక అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. ప్రతి మనిషి పుట్టుకతో పేదవాడు కాదని, పుట్టిన తర్వాత సమాజంలో ప్రతి ఒక్కరూ సమానంగా ఉండాలనే సంకల్పంతో ఆయన రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టి, ఒక టీమ్‌గా ఏర్పడి, దానికి ఆయన అధ్యక్షత వహించి, ప్రపంచంలో మరే దేశానికి లేని విధంగా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన కృషి ఫలితంగానే, ఈ రోజు మనలాంటి సామాన్యులు కూడా చట్టసభల్లో, రాజ్యాధికారంలో భాగస్వాములవుతున్నామన్నారు. మనం ఈ రోజు లోక్‌సభలో అడుగు పెట్టామంటే అది కేవలం అంబేద్కర్ గారి చొరవ వల్లనే అని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు ఆ రోజు రాజ్యాంగాన్ని రచించిన తర్వాత, బీసీలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు మరియు ప్రతి ఒక్క వర్గం వారికి న్యాయం జరిగే విధంగా ఆయన ప్రతి అంశాన్ని అందులో పొందుపరిచారన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందన్నారు. రేపు లేదా ఎల్లుండి, లోక్‌సభలోకి మహిళా బిల్లు రాబోతోందన్నారు. 33% రిజర్వేషన్లతో లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా మన భవిష్యత్తును నిర్ణయించుకునే దిశగా, రాజ్యాంగ పీఠిక మీద మనం నడుస్తున్నాం అన్నారు. కాబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాల మేరకు మనమందరం నవసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను అన్నారు. కుల వివక్షను పారద్రోలి, బీసీలకు పెద్దపీట వేశారు కాబట్టి, మనమందరం అంబేద్కర్ గారి గొప్పతనాన్ని చాటిచెబుతూ, రాజకీయ చైతన్యం దిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్నాను అన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి అపారమన్నారు. అంబేద్కర్ జన్మించిన కాలంలో తీవ్రమైన అంటరానితనం, కుల వివక్షత నెలకొని ఉండేదన్నారు. ఆ కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు అగ్రకులాల వారిని తాకినా వారు వెళ్లి స్నానం చేసే పరిస్థితులు ఉండేవని, తాగునీరు కూడా అందుబాటులో లేకుండా తీవ్ర అన్యాయం జరిగేదన్నారు. గ్రామాల్లోని బావుల్లో నీరు తాగడానికి కూడా అనుమతి లేకపోయేదని, అలాంటి ప్రయత్నం చేసిన వారిపై తీవ్రమైన శిక్షలు విధించబడేవని గుర్తు చేశారు. అలాగే కర్ణాటక, కేరళ వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలు పై వస్త్రం ధరించకూడదనే అమానుష నియమాలు అమల్లో ఉండేవని, ఆ కాలం ఎంత దారుణంగా ఉండేదో జాయింట్ కలెక్టర్ వివరించారు. అంబేద్కర్ గారు ఎంతో ప్రతిభావంతుడైన విద్యార్థి అయినప్పటికీ, ఆయనను తరగతి గది బయట కూర్చోబెట్టి చదివించేవారన్నారు. ఈ విధమైన అన్యాయ పరిస్థితుల మధ్య కూడా అంబేద్కర్ గారు విద్యను ఆయుధంగా తీసుకుని ముందుకు సాగి, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. దేశానికి సమానత్వం, హక్కులు, న్యాయం కల్పించే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. అదే విధంగా, భారత రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో కూడా ఆయన ఆలోచనలు, సూచనలు ముఖ్య పాత్ర పోషించాయన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రోజుకు 12 గంటల పని విధానాన్ని 8 గంటలకు పరిమితం చేయడంలో, మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించడంలో, కార్మిక హక్కులను రక్షించడంలో అంబేద్కర్ కృషి విశేషమన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలోనే పాకిస్తాన్, శ్రీలంక, మయన్మార్ వంటి దేశాలు కూడా స్వాతంత్ర్యం పొందాయని గుర్తు చేశారు. అయితే ఆ దేశాల్లో సైనిక పాలన ఏర్పడగా, భారతదేశంలో మాత్రం రాజ్యాంగ పరిపాలన కొనసాగుతున్నదంటే, దానికి ప్రధాన కారణం అంబేద్కర్ రచించిన బలమైన రాజ్యాంగమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ మహా మేధావి అయిన అంబేద్కర్ గారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంటరానితనం, నిరక్షరాస్యతను రూపమాపడానికి, సమాజంలోని నిరాశ నిస్పృహలను తొలగించడానికి ఈ మహానుభావులు జన్మించారన్నారు. అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా అనేక అవకాశాలు లభించాయని, దీనివల్ల మనం ఒక మెట్టు పైకి ఎదగగలిగామని తెలిపారు. అంబేద్కర్ గారి బాల్యం, చదువు మరియు ఆయన పోరాట పటిమ మనందరికీ స్పష్టంగా అర్థమవుతుందని, వారి జీవితాల నుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజంలో గౌరవం, గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకుంటే ఆ ఇంటికి, ఆ కుటుంబానికి వెలుగు వస్తుందన్నారు.

శ్రీచక్ర

బుధవారం 15-04-2026

# నగరపాలక సంస్థలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



తిరుపతి,ఏప్రిల్ 14(శ్రీచక్ర):తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగనిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు పుష్పంజలి సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, విద్య, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్హాసీమ్,వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఆశయాలను నెరవేర్చాలి...,

**మాట్లాడుతున్న టీడీపీ మహిళా నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి**



కోట :ఏప్రిల్ 14 (శ్రీ చక్ర): రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ ప్రాంగణంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ మహిళా నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆమె చేతులు మీదుగా కేక్ కట్ చేసి అందరకి పంచి పెట్టారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన గండవరం సుష్మా రెడ్డిని పంచాయతీ గ్రామస్తులు పూలమాల, శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా సుష్మా రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ ప్రఖ్యాత మేధావి అని,ఆయన ఆశయాలను ప్రతి భారతీయుడు కొనసాగించాలని,విద్యార్థులు ఆయన జీవితం,సిద్ధాంతాలను తెలుసుకుంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని సూచించారు.అదేవిధంగా అంబేద్కర్ సమానత్వం, సమన్యాయ సమాజం నిర్మాణం లక్ష్యంగా శ్రమించారని,ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

# అత్యంత వైభవంగా కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి కల్యాణం



కోట : ఏప్రిల్ 14 (శ్రీ చక్ర):కోట మండలం గూడలి గ్రామ పంచాయతీలోని స్వర్ణముఖి నదితీరాన వెలసియున్న శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని టిడిపి నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి పరివేక్షణలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు కార్తీక్ స్వామి మంత్రోచ్చారణ మధ్య స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు ధరింపజేసి వివిధరకాల పూలతో అలంకరించి కళ్యాణ మండపంలోకొలు వుదీర్చారు.వేదమంత్రొచ్చరణ మధ్య మంగళ వాయిద్యములతో కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్ల కళ్యాణి తిలకించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వి పి అగ్రహారంలో డా బి ఆర్ అంబేద్కర్ గ్రామోత్సవం

కోట : ఏప్రిల్ 14 (శ్రీ చక్ర):కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామ పంచాయతీలోని విశ్వనాధపుర అగ్రహారంలో మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతిని విపి అగ్రహారం యూత్ అధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.డా బి ఆర్ అంబేద్కర్ ప్రతిమను వివిధ రకాల పూలతో అలవరించి,ట్రాక్టర్ ట్రాలీలో ఉంచి, మేళ తాళాలుతో, మంగళ వాయిద్యములతో, బాణాసంచా వేడుకలతో వి పి అగ్రహారం, నెల్లూరుపల్లి కొత్తపాళెం,జరుగుమల్లి, కోటగ్రామ, వివిద కాలనీలలో యువత కేరింతలతో , వివిధరకాల నృత్యములతో భారీగా ఊరేగిస్తు కోట కారు స్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసం దర్భంగా కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని విపి అగ్రహారం యూత్ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించిడం చాలా ఆనందంగా ఉందన్నారు.యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తూ వివిధ కాలనీలలో బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారికి చేయూత ఇచ్చినప్పుడే అంబేద్కర్ ఆశయాలకు మనం ఇచ్చే ఘనమైన నివాళు లు అన్నారు. ఈ కార్యక్రమంలో విపి అగ్రహారం యూత్ పాల్గొన్నారు.



# కూలింగ్ ఫ్రిడ్జ్ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయం తహసిల్దార్ కటారి.జయ జయ రావు





కోట : ఏప్రిల్ 14 (శ్రీ చక్ర):ఎండలు ఎక్కువవుతున్న తరుణంలో ఆర్.వి ఫౌండేషన్ వారు కూలింగ్ ఫ్రిజ్ లు ఏర్పాటు చేయడం హర్షనీయమని కోట మండల తహసిల్దార్ జయ జయ రావు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా, కోట మండలం, కోట పట్టణంలోని ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ప్రభుత్వ సముదాయాలకు వెళ్లే దారిలో ఆర్.వి ఫౌండేషన్ సొంత ఖర్చులతో మంగళవారం కూలింగ్ ఫ్రిజ్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసిల్దార్ కటారి జయ జయ రావు చేతుల మీదగా కూలింగ్ ఫ్రిడ్జ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జయ జయ రావు మాట్లాడుతూ ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం సొంత నిధులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు.ఇంకా మరెన్నో మంచి సేవా కార్యక్రమాల తో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, మండలాల నుండి కోట పట్టణానికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయ జయ రావు,ఆర్ వి ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట కృష్ణయ్య,బిజెపి నాయకులు వనబాక కోటేశ్వరరావు,పుచ్చలపల్లి రమణయ్య,పురిణి.సుబ్రహ్మణ్యం,పాకం చెన్నకేశవులు,దాన సుధాకర్,టి శ్రీనివాసులు,రాయపు హరిబాబు,దామరపు అవినాష్, తహసీల్దార్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు పాల్గొన్న కోనేటి ఆదిమూలం





వరదయ్యపాలెం ఏప్రిల్ 14(శ్రీ చక్ర) ఆదిమూలం సత్య వేడు నియోజవర్గంలో ప్రతి చోట ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను వివరించి మొట్ట మొదటి సారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రవేశపెట్టిన విధంగా ప్రతి ఒక్కరు ఉద్యోగాలు చేసుకుంటున్నాం అంటే ఆయన రాసిన రాజ్యాంగం అధికారులు ప్రతి రాజకీయ నాయకులు అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మనము ఉద్యోగాలు చేసుకోగలుగు తున్నాం...మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల జ్యోతి అలాంటి నాయకుడు ఆయన జన్మదిన వేడుకలు ప్రతి మండలాల్లోనూ ప్రతి గ్రామాల్లోనూ గొప్పగా దేవుడు లాగా పోల్చుకొని ఘనంగా జరుపుకునేదే అంబేద్కర్ జన్మదిన వేడుకలు ప్రతిచోట అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వం తరపున నియోజవర్గానికి 50 లక్షలు మండలనికి 30 లక్షలు కేటాయించి ప్రభుత్వం సహకరించాలని శాసనసభలో మాట్లాడిన మాటలు అందరికి తెలిసి విషయమే దానిపై అధికారులు కూడా స్పందించి సహకరిస్తామన్న విషయాలు తెలిసియున్నవే.. మొదటిగా ప్రజల్లో అంబేద్కర్ అంటే రాజ్యాంగాన్ని చదివి వారి అడుగు జాడల్లో నడవడం మన మానవత్వం ప్రభుత్వ అధికారులు కూడా రాజ్యాంగం ప్రకారం ప్రజలకు సేవ చేయడం అది మన ఒక బాధ్యత అంబేద్కర్ అనేది లేకపోతే రిజర్వేషన్ అనేది లేకపోతే బడుగు బలహీన వర్గాల వెనక్కి పడే అవకాశాలు ఉండేటివి కానీ మహానేత మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలాన్ని నమ్మి రాజ్యాంగం రాసిన మహానేత మహనీయుడు ఆయన పుట్టినరోజు అంటే దేవుడితో సమానం మనమందరం అడుగుజాడల్లో నడుస్తూ రాబోయే తరాలకు మనలో మార్పు రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకల్లో ప్రతి చోట మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిమూలం అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు తెలియపరుస్తూ రాజ్యాంగం మన కర్తవ్యం మన బాధ్యత అని తెలియపరుస్తూ రాజ్యాంగం మన కర్తవ్యం మన బాధ్యత ప్రతి ఒక్కరు పాటిస్తూ ముందుకు పోతుంటే ఎలాంటి లోపాలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజలకు సేవ చేస్తూ గ్రామ అభివృద్ధికి పునాదిగా నడిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చాలా గొప్ప మహనీయుడు మహానుభావుడు కి ఎప్పుడు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ప్రతి ఒక్కరికి వినిపిస్తూ ముందుకు కొనసాగుతున్న సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం

# భారతదేశ చరిత్రలో చెరగని చెరిగిపోని సంతకం డా. అంబేద్కర్బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





వరదయ్యపాలెం ఏప్రిల్ 14(శ్రీ చక్ర) వరదయ్యపాలెంలో అంబరానంటిన అంబేద్కర్ జయంతి సంబరాలు.కేకు కోసి. అన్నదానం,వచ్చే ఏడాది జయంతి నాటికి అంబేద్కర్ విగ్రహప్రతిష్ఠ చేపట్టాలన్న పిలుపుతో లక్షల్లో విరాళం ప్రకటించిన నేతలు దాతలకు ఘనసన్మానం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యంగనిర్మాత డా బిఆర్ అంబేద్కర్ దేశ చరిత్రలో చెరగని చెరిగిపోని సంతకం అని సిపిఐ నాయకులు చిన్నిరాజ్, ఎత్తిరాజులు పలువురు వక్తలు అన్నారు,వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద మంగళవారం మాజీ సర్పంచ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చిన్నా ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి సంబరాలు చేసుకున్నరు. అన్నదానం చేశారు.వచ్చే ఏడాది అంబేద్కర్ జయంతినాటికి బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు కంకణబద్దులు కావాలని ఇచ్చిన పిలుపు మేరకు ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొప్పన తిలక్, వైసీపీ నాయకులు బందిల సురేష్, టీడీపీ నాయకులు కరుణాకర్ నాయుడు,రూ. లక్ష,చొప్పున విరాళం ప్రకటించగా,మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ హరిరెడ్డి, మాజీ సర్పంచ్ తొండూరు,కవితావేణు, దేవళ్ళ మహేంద్ర చిన్న పాండురు ఉప సర్పంచ్ వ్యాపారవేత్త బాబు నాయుడు, రాజారామ్, ఉదయ్ కుమార్ (ఫ్రెండ్స్ రూ 50 వేలు,చొప్పున విరాళం ప్రకటించారు వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి (చిలమత్తూరు), సురేష్ (ఇరుగోళం) రూ 25వేలు చొప్పున విరాళం ప్రకటించారు. వైసీపీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు వినోద్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయుడు ఆనంద్,త్వరలోనే తమవంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దాతలను అభినందనలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దుద్దు వేణు,చంద్రారెడ్డి,ఉపాధ్యాయులు బందిల కుమార్, జగన్నాథం స్థానిక నాయకులు శిబి చక్రవర్తి, ఎన్టీఆర్ వెంకయ్య ,గిరిరెడ్డి వెంకటేశ్వర్లు(ఎస్బీఐ), వరదయ్య పాలెం యువత పాల్గొన్నారు

# డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఎస్సీలకే కాదు అణగారిన వర్గాలకు మహానాయకుడు...,ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న షేక్.జలీల్ అహ్మద్



కోట :ఏప్రిల్ 14 (శ్రీ చక్ర):డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ఎస్సీ వర్గానికే కాదు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అణగారిన వర్గాల ప్రజలకూ మహా నాయకుడని అని అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలం కోటలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో టీడీపీ నేత జలీల్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అనగానే వర్గాల ప్రజలు ఈరోజు రాజకీయా లలో అన్ని ఉన్నత పదవులను అనుభవిస్తున్నా రన్న,రాజకీ యంగా,ఆర్థికంగా, సామాజిక౦గా,రిజర్వేషన్ ను వాడుకొని ఎదుగుతున్నారు అంటే కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వలనే అందరికీ అన్ని హక్కులు వచ్చాయన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలను మనమందరం అనుభవిస్తున్నాము కాబట్టి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని ముందుకు సాగడంలో ఆయనకు మనం అర్పించే గొప్ప నివాళులు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్, వాకాడు ఏఎంసీ ఛైర్మన్ దారా. ప్రవీణ్,తిరుమల శెట్టి. కోటేశ్వరరావు,విూజూరు. మల్లికార్జున్ రావు,దారా.సురేష్,షేక్ షంషుద్దీన్,చల్లా సురేష్,పిండి. వెంకటకృష్ణయ్య,ఇంగిలాల. రామయ్య,ఎల్లసిరి. కృష్ణయ్య,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ సభా, లేక నాటక సభా



వరదయ్యపాలెం, ఏప్రిల్ 14(శ్రీ చక్ర) ప్రజాస్వామ్యానికి ప్రాణం ప్రజలే. ప్రజల భాగస్వామ్యం లేకుండా జరిగే ఏ సమావేశం అయినా, అది పేరుకు మాత్రమే ప్రజాస్వామ్యం?సారాంశానికి మాత్రం శూన్యం. వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు లో తాజాగా జరిగిన గ్రామ సభ ఈ విషయంలో ఒక ఆందోళనకర ఉదాహరణగా నిలిచింది.మూడు వేలకుపైగా జనాభా ఉన్న గ్రామంలో, పది మందికీ తగ్గిన హాజరుతో గ్రామ సభ నిర్వహించడం అనేది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే కాకుండా, రాజ్యాంగబద్ధ విధానాలను తుంగలో తొక్కినట్టే. ముఖ్యంగా ఏప్రిల్ 14న?డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజు?ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకంగా జరగాల్సిన గ్రామ సభను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించడం గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది.ఈ సమావేశానికి హాజరైన వారు కేవలం కొందరు అధికారులు మరియు కొద్దిమంది వ్యక్తులే. కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, వీఆర్ఓ, వీఆర్ఏ, పారిశుద్ధ్య కార్మికులు?ఇంతే పరిమితమైన హాజరు. అయితే గ్రామం అంటే ఈ కొద్ది మందేనా? ప్రజల స్వరం, వారి అభిప్రాయాలు, వారి సమస్యలు?ఇవన్నీ ఎక్కడ?గ్రామ సభ అంటే ప్రజల వేదిక. అది అధికారుల సంతక కార్యక్రమంగా మారిపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటుంది. ఇలాంటి చర్యలు ప్రభుత్వంపై ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచుతాయి. ప్రజలే కేంద్రబిందువుగా ఉండాల్సిన వ్యవస్థలో, ప్రజలనే పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసం?ప్రజలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు?ఇది నిజంగా గ్రామ సభేనా? లేక అధికారుల మధ్య జరిగే ఒక రూపకల్పిత సమావేశమా? ప్రజల భాగస్వామ్యం లేకుండా తీసుకునే నిర్ణయాలు గ్రామాభివృద్ధికి ఎంతవరకు దోహదపడతాయి?ఇప్పటికైనా అధికారులు మారాలి. గ్రామ సభలను ముందస్తు సమాచారం ఇచ్చి, పారదర్శకంగా, ప్రజల పాల్గొనికతో నిర్వహించాలి. ప్రతి ఒక్కరి స్వరం వినిపించేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ప్రజలే మార్పు తీసుకొస్తారు అన్న హెచ్చరికను తేలికగా తీసుకోవద్దు.ప్రజలను పక్కన పెట్టిన సభ చట్టబద్ధం కాదు?ఈ భావనను గుర్తుంచుకుని, గ్రామ సభలను నిజమైన ప్రజాస్వామ్య వేదికలుగా మార్చడం ఇప్పుడు అత్యవసరం.

# నీరువాయి లో ?.1.80 కోట్లతో సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవం ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదగా

వరదయ్యపాలెం ఏప్రిల్ 14(శ్రీ చక్ర) పిచ్చాటూరు మండలం నీరువాయిలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ?.1.80 కోట్లతో సోలార్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరా ఇంటి కి అందించారు ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు చంద్రశేఖర్ ఎస్సీ, వెంకటరమణ ఏడి గ్రా,దేవ ఆశీర్వాదం డి ఈ ఈ మరియు ఏ.ఈ లు కూడా పాల్గొన్నారు అంతకు ముందు నీరువాయిలోని డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిమూలం గజ మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ సంఘం ప్రతినిధులు, అభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతికి డిఎన్ఎఫ్ ఆర్థిక సహాయం

**.గొల్లపాలెం ఉడావారిపేటకు 24 వేలు అందజేత**

**పూలమాలలు వేసి నివాళులర్పించిన దేగల అబ్బు**




కాజులూరు, ఏప్రిల్ 14( శ్రీచక్ర)అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని జరిపించే సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయంగా దేగల నాగేంద్ర ఫౌండేషన్ తరవున 24 వేలు రూపాయలు అందజేశారు.ఈమేరకు మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర తన ఫౌండేషన్ తరవున గొల్లపాలెం ఊడవారి పేటలో 24,000 ఆర్థిక సహాయాన్ని ఆయన తండ్రి దేగల సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు.ఈసంర్భంగా సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి దానిని వాళు ళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విశ్వవ్యాప్తంగా మార్గదర్శకమై నిలిచిందని పేర్కొన్నారు. కేవలం ఆయన విగ్రహాల్ని పూజించడమే కాకుండా ఆయన ఆశయాలు సిద్ధాంతాలను యువత ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు పాల్గొని విజయవంతం చేసారు

## కాజులూరు జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు

**స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ.ఉత్సాహంగా పాల్గొన్న వక్తలు**


**అంబేద్కర్ ఆలోచనలు దేశానికి దిశానిర్దేశం: దండాలు**





కాజులూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు కాజులూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలో గల గొల్లపాలెం ధనలక్ష్మీపేటలో కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ ఆశయాలు, సమానత్వ సిద్దాంతాలు ప్రధానంగా ప్రతిధ్వనించాయి. జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు వీరవల్లి గణపతి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేసన గంగరాజు, అనుసూరి శ్రీను, పోతుల కిషోర్, దడాల ఏడుకొండలు , రెహమాన్, అత్తిలి వెంకటరమణ, కన్నా,దేవు మహేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల అసోసియేషన్ ద్వారా సమకూర్చిన స్వీట్లు, చాక్లెట్లు ను టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మిడి సోమాలమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి దడాల ఏడుకొండలు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనలు దేశానికి దిశానిర్దేశం చేశాయని, సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని పేర్కొన్నారు. న్యాయశాఖ మంత్రిగా, కార్మికశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసి, వయోజనులకు ఓటు హక్కు, మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప తత్వవేత్తగా ఈసంధర్భంగా కొనియాడారు.అలాగే మండలంలో శలపాక, గొల్లపాలెం, ఆర్యవటం, బంధనపూడి, చేదువాడ, దుగ్గుదుర్రు, జగన్నాధగిరి, కుయ్యేరు, కాజులూరు, ఉప్పుమిల్లి ,మంజేరు , అంద్రంగి,తదితర గ్రామాల్లో కూడా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆయా చోట్ల ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో మండల తహశీల్దార్ జి.ఆర్.ఠాగూర్, ఆర్ఐ వేగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ మోహన్ కుమార్, ఎంపీపీ మాత భారతి మురళీ, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగేశ్వరి నాగార్జున,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేడ్కర్ వాదులు, యువకులు , గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంబేడ్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈసందర్భంగా ఆయా చోట్ల పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు.

## కాజులూరు బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో అంబేద్కర్ ఘన నివాళులు. కేక్ కట్ చేసి స్వీట్లు, రొట్టెలు, పంపిణీ.




కాజులూరు, ఏప్రిల్,14( శ్రీచక్ర) భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, కాజులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పిలుపు మేరకు, మంగళవారం కాజులూరు మండలంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఎంపీటీసీ కొప్పిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు, కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణమూర్తి అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు .బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ తొలుత జిల్లా ప్రజలందరికీ జై భీమ్ టీం సోదరులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, విశ్వవ్యాప్తంగా భారతదేశం నెం1స్థానంలో ఎదుగుతుంది అంటే ప్రధాన కారణం, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు తీరులోనే ఉందని, అలా అమలు చేయడంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలో ఏర్పడిన నరేంద్ర మోడీ నాయకత్వంలో నూటికి నూరు శాతం జరుగుతోందన్నారు.ప్రజల అభ్యున్నతికి మహిళల సాధికారతకు కార్మికులు అభివృద్ధి ఇలా ఏదైతే ఆ మహానుభావుని కలలు ఉన్నాయో, అవిసహాకారం అవుతూ ఈరోజు ప్రపంచంలోనే దేశం ఎదుగుతుందని అన్నారు. అలాగే యువత కూడా వారిని వారి జీవితాన్ని ఆశయంగా తీసుకుని ఆచరణలో పెట్టుకుని గ్రామాల ప్రజల అభ్యున్నతికి సేవా మార్గంలో పయనించాలని అప్పుడే వారి ఘన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పినిపే సతీష్ చంద్ర చేతుల మీదుగా వృద్ధులకు ఫ్రూట్స్ రొట్టెలు పంపిణీ చేసారు .ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ , సాయి ,తలాటం అమ్మాజీ , కే శ్రీనివాసరెడ్డి , కోటి నాగేశ్వరరావు , పైడికొండల రామకృష్ణ , బండారు సత్యనారాయణ గారు కొప్పన లక్ష్మి , నరాల దుర్గాప్రసాద్ , గుంటముక్కల మహేంద్ర కుమార్ ,పెద్దిరెడ్డి వీరభద్రం ,దేవు పట్టాభి , ఎం ఏడుకొండలు , దడాల త్రిమూర్తులు ,గీసాల భీమేష్ , పితాని సత్యనారాయణ పిల్లి బాలకృష్ణ ,నందుల వీరభద్రం తదితర పెద్దలు ఆయా గ్రామాలలో ప్రజలు కార్యకర్తలతో ఘనంగా జరుపుకొన్నారు.

## మాజి జెడ్పీ వైఎస్ చైర్మన్ టిడిపి నేత చింతపల్లి వీరభద్రరావు మృతి .పార్టీ పెద్దదిక్కుని కోల్పోయింది







రామచంద్రపురం, ఏప్రిల్ 14( శ్రీచక్ర)సీనియర్ టిడిపి నేత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు (79) మంగళవారం తుదిశ్వాస విడిచారు . వీరభద్రరావుకు ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ క్లాటు అయినా సందర్భంగా గత 15 రోజులు క్రితం కాకినాడలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చేయించుకున్నారు . ఆయనకు సర్జరీ చేసిన నాటినుండి కోమాలోకి వెళ్ళడంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. వీరభద్ర రావు భార్య సీత గత 2023లో చనిపోగా, ఆయనకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు .సాయంత్రం 6 గంటలకు ఆసన్ బాధ గ్రామం ఆయన అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పార్టీ పెద్ద దిక్కును కోల్పోయింది. వీరభద్రరావు మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసినాటీనండి ఏనాడు విమర్శలకు తావు లేకుండా తన రాజకీయ ప్రస్థానంలో ఒక మకుటం లేని మహారాజుగానే వెలిగారు. దీంతో తెలుగుదేశం పార్టీ పెద్దదిక్కుని కోల్పోయిందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కూటమినాయకులు తమ సంతాపాన్ని తెలియజేశారు.వీరబద్ద్రావు రాజకీయ రంగ ప్రవేశ.రామచంద్రపురం మండలం హాసన్ బాధ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటరత్నం కుమారుడు వీరభద్రరావు వ్యవసాయ కుటుంబంలో జన్మించి తండ్రి రాజకీయ నిస్వార్థ సమాజ సేవలో తనవంతుగా సేవాకార్యక్రమాలు చేస్తూ ఆయన1981 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంతం పద్మనాభం శిష్యునిగా రాజకీయ రంగం ప్రవేశం చేసి రాజకీయ మెళు కవులలో సామర్థ్యం పెంచుకొని అప్పట్లో తూర్పుగోదావరి జిల్లాలో నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షునిగాను,1985 నుండి 1988 వరకు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పనిచేసారు. 1988 నుండి 1994 వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ మెంబరుగా పనిచేసి 1989 నుండి 1991 వరకు రామచంద్రపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. 1901 నుండి 1994 వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పనిచేసిన వీరభద్రరావు. 1994 లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎం.సి.టి.సి. ఎన్నికల్లో హసన్ బాద గ్రామం నుండి పోటీచేసి గెలుపొందారు. ఈయన రెండు పర్యాయాలు రామచంద్రపురం మండలం ఎంపిపి గా ప్రజలకు సేవలు అందించారు.1997లో ప్రజల అభీష్టం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరి 2000 సంవత్సరంలో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో రామచంద్రపురం మండలం నుండి టిడిపి తరపున జెడ్.పి.టి.సి. అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. టిడిపి జిల్లా నాయకత్వం అప్పటి లోకసభ సీకర్ జి.ఎమ్.సి. బాలయోగి ప్రోత్సహంతో తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో సైతం ఆయన సన్నిహితంగానే ఉండేవారు. తండ్రి వెంకటరత్నం క్రమశిక్షణలో నిజాయితీగా, నిస్వార్థ ప్రకాసేవ చేయడం అనేది ఆయన జీవిత ఆశయంగా కాగా రాజకీయాలను ఆయుధంగా వాడుకుని ధనార్జన చేయడం గాని, తప్పుడు పనులు చేయడంలో కాని ఆయన ఏనాడూ విమర్శలకు గురికాలేదు ప్రజల్లో ఉత్తమ నాయకునిగా మన్ననలను పొందగలిగారు. ప్రజల అవసరాలను తెలుసుకుని చేయగలిగిన సహాయ సహకారాలు సైతం అందించారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు విద్య అభ్యసింపచేయడానికి కృషి చేయడం ఆయనకు అత్యంత ప్రీతికరమైన అంశంగా చెప్పవచ్చు యువతకు ప్రోత్సాహం అందించడం సేవాకార్యక్రమాల్లో పాల్గొనడంలో పేరు ప్రతిష్ఠతలను తెచ్చుకున్నారు జిల్లాలోని ఉపాధ్యాయ. అధ్యాపక వర్గాల నుండి ఎంతో అభిమానాన్ని సైతం నాడు మన్ననలను పొందగలిగారు ఏనాడూ ఎవరి నుండి నాటి నుండి తుదిశ్వాస విడిచేవరకూ ఆయనపై విమర్శ అనేది లేకుండాతన రాజకీయ ప్రస్థానంలో వ్యవస్థకు ఉత్తమ లక్షణాలు కలిగిననాయకత్వంఎంతైనా అవసరం అని అభిప్రాయం ఆశయాలతో, నిస్వార్థంగా అందరిలోనూ ఉత్తమ వ్యక్తిగా గుర్తింపుపొందిన వ్యక్తిగా వీరభద్రరావు నిలిచారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు ద్రాక్షారామం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవివరించనుదని ఉహాగానాలు విపరీతంగా వచ్చినప్పటికీ ఆయనకుచివరిదశలోదక్కకుండాపోయింది దీంతో ఆయన కొంత మేర మనోవేదనకు గురైనట్లు అప్పట్లో సమాచారం.

## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అడుగులు వేయాలి: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి ఏప్రిల్ 14 (శ్రీ చక్ర,)జీలుగుమిల్లిలో వైభవంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జీలుగుమిల్లి మండల కేంద్రంలో నీలి కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కేవలం ఉత్సవాలుగా కాకుండా, బాబాసాహెబ్ ఆశయాల పునరంకిత సభగా సాగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వాన్ని రాజ్యాంగబద్ధంగా కల్పించిన మహనీయుడని కొనియాడారు.భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, అది బలహీన వర్గాలకు రక్షణ కవచం వంటిదని ఎమ్మెల్యే వివరించారు.చదువుకో, పోరాడు, సమీకరించు అనే నినాదాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, ఉన్నత విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని భరోసా ఇచ్చారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సభలో పలువురు నాయకులు అంబేద్కర్ జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో:జనసేన నాయకులు: మండల అధ్యక్షులు పసుపులేటి రామ,పాలోజి దుర్గ ప్రసాద్,నారగాని నరేంద్ర,చామన శేఖర్ యూత్ ప్రతినిధులు: అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దారా మనోజ్ కుమార్,బొంతు వెంకటేశ్వరరావు,బొంతు రామకృష్ణ, సభ్యులు: చాబత్తుల అరుణ్ కుమార్,మద్రి రాజేష్,గెడ్డం జనార్దన్,నరసింహ,మాధవ,తలారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొనడంతో జీలుగుమిల్లి పరిసర ప్రాంతాలు జై భీమ్ నినాదాలతో మారుమోగాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ యూత్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.



### టీడీపీ సీనియర్ వీరభద్రరావు మృతి పట్ల మంత్రి సుభాష్ సంతాపం.

**పాడే మోసి కడసారి వీడ్కోలు పలికిన మంత్రి సుభాష్.**



రామచంద్రపురం, ఏప్రిల్ 14 (శ్రీచక్ర)ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు మరణంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే స్వగ్రామమైన హసనాబాద్‌కు చేరుకుని, భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంతిమ యాత్ర లో పాల్గొని పాడి మోసి కడసారి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం చింతపల్లి వీరభద్రరావు పార్థివ దేహంపై తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు.చింతపల్లి వీరభద్రరావు మరణం పార్టీకి తీరని లోటని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఆయన పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.మంత్రి సుభాష్ వెంట టిడిపి రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, బలుసు శివప్రసాద్, కోట తాతబ్బాయి, టేకుమూడి సత్యనారాయణ, నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.



# ఏపీ యు ఎస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి



మార్కాపురం ఏప్రిల్ 14 (శ్రీ చక్ర)మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మార్కాపురం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఏపీ యు ఎస్ జిల్లా కార్యాలయం లో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు.ఘనంగా.జరిగాయి.ఈకార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు వై.కోటేశ్వరరావు ప్రధానకార్యదర్శి కె శ్రీనివాసులు, కోశాధికారి వి రమణయ్య , జిల్లా సంపర్కఅదికారి కె. విశ్వేశ్వరరావు, తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , వై శ్రీనివాసరావు ఉపాధ్యాయులు శ్రీ జి నాగేంద్రుడు, బి శ్రీనివాసులు, టీ వీరమణ, సంజీవ్, , మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపం లో గల అంబేద్కర్ విగ్రహాని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వక్తలు అట్టడుగు వర్గాలకు వారు చేసిన సేవలను వారి నిరూపమానమైన దేశభక్తి ని కొనియాడారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



మార్కాపురం ఏప్రిల్ 14 (శ్రీ చక్ర)మార్కాపురం వట్టణంలో భారత రాజ్యాంగ..రూపకర్త.భారత.రత్నబాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోర్టు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సయ్యద్ సాదిక్ . ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ జీవితం.మనందరికీస్ఫూర్తిదాయకమని, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి పీడిత ప్రజలకు వారి హక్కుల్ని కల్పించి సమాజంలో భారత దేశ ప్రజలు సమాన హక్కుల తో బతకటానికి స్వేచ్ఛ వాయువుల అందించిన మహనీయుడని కొనియాడారు. భావితరాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ గబోధనలను అందిస్తూ ఆచరిస్తూ భారత రాజ్యాంగాన్ని మనమందరం రక్షణగా నిలిచి ప్రజలందరికీ భారత రాజ్యాంగ ఫలాలు అందే విధంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో రాజ్యాంగ విలువలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని ఎక్కడ కూడా విస్మరించకుండా సుపరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్ గారు, బి కొండల్ ప్రజాపతి గారు, డి కాశిం గారు, షేక్ హుస్సేన్ గారు, అడ్వకేట్ రత్నం గారు, షేక్ తాజ్ హుస్సేన్ గారు, నిశనం పాపయ్య గారు, దుమ్మని చందు గారు, అరేటి సుబ్బారావు గారు, షేక్ మస్తాన్ గారు,యనం శివకృష్ణ గారు పాల్గొని నివాళులర్పించారు.

## ఎం ఆర్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో 135 వ జయంతి కార్యక్రమం

మార్కాపురం ఏప్రిల్ 14 శ్రీ చక్రమార్కాపురం భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత, భారతరత్న అవార్డు.గ్రహీత,.డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భముగా.యం.ఆర్.హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ అసోసియేషన్ వారు మార్కాపురం జిల్లా అధ్యక్షుల వారి ఆధ్వర్యములో పూలమాలలతో సత్కరించి, వారిని మననము చేసుకుంటూ, జోహార్లు అర్పించడము జరిగినది, ఈ కార్యక్రమమునకు జిల్లా చైర్మన్: డాక్టర్ ఎన్వి.బి.యల్. కిరణ్ కుమార్, హ్యూమన్ రైట్స్ ఏపి. స్టేట్ జనరల్ సెక్రటరి: కర్రా నాగిరెడ్డి, ఏపి. స్టేట్. చీఫ్ కన్వీనర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, యర్రగొండపాలెం మండల ప్రెసిడెంట్ :కోలా శ్రీనివాసులు, మార్కాపురం మండలం: యం. శివప్రసాద్, సిద్ధం కృష్ణవేణి(జిల్లా మహిళా నాయకురాలు) జిల్లా సెక్రటరి: అల్లూరి యాదవ్, పోలయ్య పాల్గొనడము జరిగినది.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





మార్కాపురం ఏప్రిల్ 14 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా .పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు×ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా గారి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్ ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త మన భారత రాజ్యాంగ రూపకల్పనలో క్రియసీలిక పాత్ర పోషించిన వ్యక్తి. .ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకొని ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి. .మేధస్సుతోపాటు మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తి. దళిత కుటుంబంలో పుట్టడం వల్ల చిన్నప్పటి నుంచి ఆయన వివక్షతను ఎదుర్కొన్నాడు. ఈ వివక్షత వలన అంబేద్కర్ పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు. అందుకే ఈ పట్టుదల వల్ల న్యూయార్క్ నగరంలో కొలంబియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. లండన్ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టాను పొందారు. అణగారిన వర్గాలకు సమానత్వం కల్పించడానికి జీవితాంతం కృషి చేశారు. అంతేకాదు న్యాయవాదిగా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారు. .భారతదేశ ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక పాత్ర పోషించారు. భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా విధులను నిర్వహించారు. అంబేద్కర్ గారు విదేశాల నుంచి ఎకనామిక్స్ లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడు. అంబేద్కర్ బహు భాషావేత్త తొమ్మిది భాషల్లో పరిజ్ఞానం ఉన్న వ్యక్తి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పాటలు పుస్తకాలు రాయడం జరిగింది. అదేవిధంగా భారతదేశంలో ఎక్కువ విగ్రహాలు ఉన్న ఏకైక వ్యక్తిగా అమృత్కర్ గారికి ఈ ఘనత దక్కుతుంది. వారు చేసిన సేవలను గమనించి మరణాంతరం 1990లో భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డును ప్రకటించింది..ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాసిం వలి, మార్కాపురం నియోజకవర్గ కేకేసి అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ అబ్బనీ, షేక్ అబ్దుల్ , జీవయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

అనంతపురం,అనంతపురం,కాశీ యాత్రకు వెళ్లిన ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి.. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామస్తులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపిగంజ్ టోల్గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు చాలా దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి బస్సును ఢీకొంది. బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు సునీత తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

మైలవరంమైలవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, శాసనసభ్యుని కార్యాలయం నందు గల అంబేద్కర్ చిత్రపటానికి, మైలవరం మాలపల్లి ఆదంపురం లొ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, విఘ్నేశ్వర హోటల్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహములకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు...ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవితములో అంటరానితనం,కుల వివక్షత ఎదుర్కొని, ఉన్నతమైన చదువులు చదివి భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగమై కులం మతాలకు అతీతంగా భారతదేశంలోనే గర్వించదగ్గ, కొనియాడదగిన నాయకుడుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నిలిచారని ఆయన పోరాటం ఆయన ఆసియా సాధనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మనిషి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన స్థానంలో నిలవాలని, అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు. భారతదేశంలోనే అత్యధిక ఆధారణ, అభిమానం కలిగిన నాయకులలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. అందుకనే అంబేద్కర్ ని భారత దేశ ఐకానిక్ స్టార్ అంటారన్నారు...

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ఘనంగా బాబాసాహెబ్ కు నివాళి

విజయనగరం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు విజయనగరంలో ఘనంగా జరిగాయి. ?మంగళవారం స్థానిక బాలాజీ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు




మాధవన్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగంలోని రైట్ టు లివ్, రైట్ టు ఈక్వాలిటీ, రైట్ టు స్పీచ్ వంటి ప్రాథమిక హక్కుల వల్ల సమాజంలో ప్రతి వర్గానికి, ప్రతి కులానికి సమానత్వం మరియు గౌరవం లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ?చిన్నతనంలో తాను ఎదుర్కొన్న వివక్షను మరెవరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. నేడు వెనుకబడిన వర్గాల కుటుంబాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటే అది ఆయన కల్పించిన రాజ్యాంగ ఫలాలేనని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వం తరపున ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, భావితరాలకు ఆయన ఆశయాలను, గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.

## ఏపీలో కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

కడప, ఏప్రిల్ 14, ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది.రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

## సింగపూర్ ట్రైనింగ్ మంత్రులు

విజయవాడ, ఏప్రిల్ 14, ఈ నెల 21 నుంచి 27 వరకు తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో పర్యటిస్తారు. తొమ్మిదిమంది మంత్రుల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ తొమ్మిది మంత్రులతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి సీనియర్ అధికారులు కూడా సింగపూర్ వెళ్లబోతున్నారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలతో పాటుగా ఇతర అంశాలపై నైపుణ్యాలు పెంచుకునేందుకు శిక్షణ కోసం మంత్రులు సింగపూర్ వెళ్లబోతున్నారు. ఈ పర్యటనలో మంత్రులకు ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఉంటుంది. ఈ తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇచ్చే లీడ్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.మొదటిరోజు మంత్రులకు నేషనల్ ఫస్ట్ అంశంపై శిక్షణ ఉంటుంది.. ఈ అంశంపై నిపుణులు వివరిస్తారు. రెండో రోజు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యే అంశంపై ట్రైనింగ్ ఉంటుంది. మూడో రోజు అత్యవసర పరిస్థితులు ఎదురైతే.. ఆ సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఉంటుంది. నాలుగో రోజు డిజిటల్ గవర్నమెంట్, సాంకేతిక పరిజ్ఞానం అమలుపై ట్రైనింగ్ ఇస్తారు. ఐదో రోజు ఆర్థిక వృద్ధిపై శిక్షణ ఉంటుంది..




# నాని మూవీ రిలీజ్ మళ్లీ వాయిదా పడుతుందా?




: నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. మార్చి నుంచి ఆగస్టుకు వాయిదా పడిన ఈ సినిమా, మళ్ళీ పోస్ట్‌పోన్ అవుతుందా అనే సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. హీరోయిన్ కయదు లోహార్ బర్త్ డే పోస్టర్‌లో డేట్‌ను కన్ఫర్మ్ చేసినప్పటికీ, ఇండస్ట్రీలో మాత్రం గుసగుసలు ఆగడం లేదు. అసలు ఈ సినిమా లేట్ అయితే నాని నెక్స్ట్ ప్రాజెక్ట్స్ పరిస్థితి ఏంటి? అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆ వివరాలు చూద్దాం. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్' సినిమాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 21న విడుదల చేయాలని నాని గట్టి పట్టుదలతో ఉన్నారు. నిన్న విడుదలైన హీరోయిన్ పోస్టర్‌లో కూడా ఇదే తేదీని మరోసారి ముద్రించారు. అయితే, గతంలో కూడా ఇలాగే చెప్పి వాయిదా వేయడంతో, కేవలం పోస్టర్లను చూసి మాట మీద ఉంటారని గ్యారెంటీ లేదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికైతే డేట్ మారలేదని క్లారిటీ ఉన్నా, షూటింగ్ ఆలస్యమైతే మళ్ళీ వాయిదా తప్పదేమో అన్న భయం అభిమానుల్లో ఉంది.సుజిత్ ప్రాజెక్ట్‌పై పడుతున్న ప్రభావం: ఈ సినిమా షూటింగ్ ఎంత లేట్ అయితే, దాని ప్రభావం నేరుగా నాని తర్వాత సినిమా 'బ్లడీ రోమియో' మీద పడనుంది. దర్శకుడు సుజిత్ ఇప్పటికే స్క్రిప్ట్, కాస్టింగ్ అంతా సిద్ధం చేసుకుని నాని డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. 'ది ప్యారడైజ్' కోసం నాని పెంచిన జుట్టు, గెడ్డం లుక్ మార్చాలంటే ఆ సినిమా షూటింగ్ పూర్తిగా అయిపోవాలి. ఇక శ్రీకాంత్ ఓదెల గుమ్మడికాయ కొట్టే వరకు, సుజిత్ కొబ్బరికాయ కొట్టలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఇతర నటీనటుల కాల్ షీట్స్ కూడా వృధా అయ్యే అవకాశం ఉంది. మేకోవర్ ఇబ్బందులు.. దర్శకుల మొండిపట్టు: ఒకప్పుడు నాని ఒకే లుక్ తో రెండు సినిమాలు చేసేవారు, కానీ ఇప్పుడు ప్యాన్ ఇండియా మార్కెట్ కావడంతో ప్రతి సినిమాకు డిఫరెంట్ మేకోవర్ అవసరమవుతోంది. అటు 'పెద్ది', ఇటు 'ప్యారడైజ్' రెండు సినిమాలు కూడా ఒకే రకమైన సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇక పాటల చిత్రీకరణ, క్వాలిటీ విషయంలో దర్శకులు ఎక్కడా రాజీ పడకపోవడంతో షూటింగ్ ఆలస్యమవుతోంది. నిర్మాతలు ఒక తేదీ అనుకుంటే, దర్శకుల మొండిపట్టు వల్ల సినిమా అనుకున్న టైంకి థియేటర్లకు రాలేకపోతోంది.నాని ఈ సినిమా కోసం తన సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో ఈ మూవీతో పెద్ద బ్రేక్ వస్తుందని ఆయన ధీమాగా ఉన్నారు. ఇప్పటిదాకా అందని ద్రాక్షలా ఉన్న బాలీవుడ్ మార్కెట్‌ను ఈ సినిమాతో కొల్లగొట్టాలని ఫ్యాన్స్ కూడా ఆశిస్తున్నారు. ఇక ఆగస్టు 21న గనక సినిమా వస్తే అంతా సవ్యంగానే ఉంటుంది, కానీ ఏ మాత్రం తేడా వచ్చినా నాని లైనప్ మొత్తం తారుమారవుతుంది. మరి ఈ సారి నాని అనుకున్న టైంకి బాక్సాఫీస్ దగ్గరకు వస్తారో లేదో చూడాలి!

# ప్రెజర్ లో నందమూరి లెగసీ.. అందుకే డెబ్యూ ఆలస్యం?

టాలీవుడ్‌లో ఘన చరిత్ర కలిగిన నందమూరి కుటుంబం నుంచి నాలుగో తరం హీరో ఎంట్రీపై ఒకప్పుడు భారీ అంచనాలు నెలకొన్నాయి. హరికృష్ణ మనవడు, జానకిరామ్ కొడుకు అయిన యువ నందమూరి తారక రామారావును హీరోగా పరిచయం చేస్తూ జయా చౌదరి 2024లో చేసిన అనౌన్స్‌మెంట్ మంచి హైప్‌ను క్రియేట్ చేసింది. కానీ ఆ అనౌన్స్‌మెంట్ తర్వాత ప్రాజెక్ట్ పూర్తిగా సైలెంట్ కావడం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తోంది. అనౌన్స్‌మెంట్ తో భారీ బజ్ అప్పట్లో ఈ సినిమా కోసం ప్రత్యేకంగా రిలీజ్ చేసిన వీడియోలు, వరుస ప్రెస్ మీట్లు, తెలుగు సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసే సినిమా అనే స్టేట్‌మెంట్లు.. సినిమాకు భారీ బజ్ తీసుకొచ్చాయి కానీ ఆ హడావుడి తర్వాత సినిమా అసలు సెట్స్ మీదికి వెళ్లిందా? లేదా అనే ప్రశ్నలకు ఇప్పటివరకు క్లారిటీ లేదు. దీంతో ఈ ప్రాజెక్టు విషయంలో నెలకొన్న సైలెన్స్ మిస్టరీగా మారింది. ఫామ్ లో లేని చౌదరి ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ జయా చౌదరిపై కూడా చర్చ మొదలైంది. ఒకప్పుడు స్టార్ హీరోలకు సక్సెస్‌లు అందించిన ఆయన, ఈ మధ్య కాలంలో ఫామ్ కోల్పోయినట్టు ఇండస్ట్రీలో అభిప్రాయముంది. ముఖ్యంగా రేయ్ సినిమా లాంటి ఫలితాలు ఆయన మార్కెట్ ఇమేజ్‌పై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నందమూరి కొత్త హీరోను భారీగా లాంచ్ చేయడంపై రిస్క్ అంచనాలు జరుగుతున్నాయా అన్నది ఆసక్తికర అంశం. ఫ్యామిలీ సపోర్ట్ ఉన్నప్పటికీ.. ఇండస్ట్రీలో చర్చ మరీ ముఖ్యంగా, నందమూరి ఫ్యామిలీ సపోర్ట్ ఉన్నప్పటికీ ప్రాజెక్ట్ డిలే అవుతుండటం మరింత చర్చకు దారితీస్తోంది. ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లాంటి స్టార్ హీరోలు ఉన్న ఫ్యామిలీలో ఒక డెబ్యూ ప్రాజెక్ట్ ఇంతకాలం పెండింగ్‌లో ఉండటం సాధారణ విషయం కాదు. ఇది ఇంటర్నల్ ప్లానింగ్‌లో భాగమా? లేక ప్రాజెక్ట్‌పై రీవర్క్ జరుగుతోందా? అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే,



ఈ డిలే వెనుక స్ట్రాటజిక్ డెసిషన్ ఉండొచ్చని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్, కంటెంట్‌పై పెరిగిన అంచనాలు దృష్ట్యా కొత్త హీరోను సరైన స్క్రిప్ట్‌తో, సరైన టైమింగ్‌లో పరిచయం చేయాలనే ఆలోచన ఉండవచ్చని అంటున్నారు. తొందరపడి డెబ్యూ చేస్తే ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాన్ని ఫ్యామిలీ సీరియస్‌గా తీసుకుంటుందనే అభిప్రాయం ఉంది. అయితే ఈ మొత్తంలో ప్రధానంగా హైలైట్ అవుతున్న అంశం.. నందమూరి లెగసీ ప్రెజర్. సీనియర్ ఎన్టీఆర్ లాంటి మహానుభావుడు నిర్మించిన బ్రాండ్ ఇమేజ్‌ను కొనసాగించడం చిన్న విషయం కాదు. ఆ లెగసీకి తగ్గట్టుగా డెబ్యూ ప్లాన్ చేయాలనే ఒత్తిడి సహజమే. అందుకే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, పర్ఫెక్ట్ లాంచ్ కోసం వేచి చూస్తున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా అనౌన్స్‌మెంట్ తర్వాత ప్రాజెక్టు గురించి ఎలాంటి అప్డేట్స్ లేకపోవడం ఈ గాసిప్స్ కు మరింత బలం ఇస్తోంది. ఏదేమైనా ఈ డెబ్యూ మాత్రం సాధారణంగా ఉండదనే విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.



# మహేష్ మూవీ రీ రిలీజ్‌కు కొత్త టచ్.. న్యూ బ్యాక్‌గ్రౌండ్

సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్‌లో స్టైలిష్ యాక్షన్ డ్రామాగా నిలిచిన 'అతిథి' ఇప్పుడు సరికొత్త హంగులతో థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 29న విడుదల కానున్న ఈ మూవీ, కేవలం రీ-రిలీజ్ మాత్రమే కాదు, ఒక కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుడుతోంది. మునుపెన్నడూ లేని విధంగా టెక్నికల్ మార్పులతో, సరికొత్త అనుభూతిని ఇచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. అసలు ఈ రీ-రిలీజ్‌లో ఉన్న స్పెషాలిటీ ఏంటి? మణిశర్మ మేజిక్ మళ్లీ ఎలా ఉండబోతోంది? ఈ వివరాలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. ఆ విశేషాలు చూద్దాం.. రీ-రిలీజ్‌లో సరికొత్త ప్రయోగం: సాధారణంగా పాత సినిమాలు రీ-రిలీజ్ అంటే కేవలం క్లారిటీ పెంచి రిలీజ్ చేస్తారు. కానీ 'అతిథి' విషయంలో మేకర్స్ మరో అడుగు ముందుకేశారు. ఈ సినిమాను కేవలం 4ఐకి మార్చడమే కాకుండా, మొత్తంగా రీ-ఎడిటింగ్ చేస్తున్నారు. అంటే పాత వెర్షన్‌లో లేని కొత్త సీన్స్ లేదా అనవసరమైన సన్నివేశాలను తొలగించి సినిమాను మరింత షార్ప్‌గా మార్చబోతున్నారు. తెలుగు సినిమాలో ఇలా ఒక రీ-రిలీజ్ కోసం సినిమాను మళ్ళీ ఎడిట్ చేయడం ఇదే మొదటిసారి అని చెప్పొచ్చు. ఇది ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమా చూస్తున్న ఫీలింగ్ ఇస్తుంది. ఈ రీ-రిలీజ్‌లో అతిపెద్ద హైలైట్ అంటే అది మణిశర్మ సంగీతం. ఈ సినిమాకు అప్పట్లో మణిశర్మ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఒక రేంజ్‌లో ఉండేది. అయితే ఇప్పుడు వస్తున్న 4ఐ వెర్షన్ కోసం ఆయన కేవలం సౌండ్ క్వాలిటీ పెంచడమే కాకుండా, చాలా చోట్ల మళ్ళీ కొత్తగా మ్యూజిక్ ఇస్తున్నారట. దీన్నే 'రీ-బీజీఎం' అని పిలుస్తున్నారు. మహేష్ బాబు ఎలివేషన్ సీన్లకు మణిశర్మ ఇచ్చే కొత్త



టచ్ థియేటర్లలో ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. సరికొత్త సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఈ యాక్షన్ మూవీ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. విజువల్స్ అండ్ రీ-రికార్డింగ్: టెక్నికల్ పరంగా ఈ సినిమాను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు. 4ఐ రెస్టోరేషన్ వల్ల స్క్రీన్ మీద మహేష్ బాబు లుక్స్ మరింత స్టైలిష్‌గా కనిపించనున్నాయి. దీనికి తోడు రీ-రికార్డింగ్ ప్రక్రియను కూడా చాలా జాగ్రత్తగా చేస్తున్నారు. అంటే డైలాగుల క్లారిటీ నుంచి యాక్షన్ సీక్వెన్స్‌లలో వచ్చే శబ్దాల వరకు అన్నీ లేటెస్ట్ టెక్నాలజీతో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఇక దీనివల్ల 17 ఏళ్ల క్రితం వచ్చిన సినిమా అయినా, ఇప్పుడున్న లేటెస్ట్ సినిమాలతో పోటీ పడేలా మేకర్స్ సిద్ధం చేస్తున్నారు. ఫ్యాన్స్‌కు అసలైన పండుగ: మొత్తానికి మే 29న మహేష్ బాబు ఫ్యాన్స్‌కు థియేటర్లలో అసలైన పండుగ వాతావరణం కనిపించబోతోంది. ఒక సినిమాను మళ్ళీ ఎడిట్ చేసి, మ్యూజిక్ మార్చి రిలీజ్ చేయడం అనేది టాలీవుడ్‌లో ఒక విప్లవాత్మక మార్పుగా భావిస్తున్నారు. ఇక ఈ ప్రయత్నం సక్సెస్ అయితే భవిష్యత్తులో మరిన్ని క్లాసిక్ సినిమాలు ఇదే పంథాలో వచ్చే అవకాశం ఉంది.

# 3 రోజుల్లోనే లాభాల్లోకి 'డెకాయిట్'.. ఇది కదా ప్లానింగ్ అంటే..



టాలీవుడ్ లో కంటెంట్ కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా పేరు తెచ్చుకున్న అడివి శేష్ మరోసారి తన ఎంపికతో సక్సెస్ సాధించారు. ఆయన నటించిన లేటెస్ట్ మూవీ డెకాయిట్ విడుదలైన మూడు రోజుల్లోనే ప్రాఫిట్ జోన్ లోకి చేరి అందరినీ ఇప్పుడు ఆశ్చర్యపరుస్తోంది. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న విడుదలైన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ భారీ కలెక్షన్లు సాధిస్తోంది. లవ్, ఫ్యామిలీ, యాక్షన్, రొమాన్స్ ఎలిమెంట్స్ తో తెరకెక్కిన ఆ చిత్రానికి ప్రారంభం నుంచే మంచి హైప్ ఏర్పడింది. టీజర్, ట్రైలర్‌లకు వచ్చిన స్పందనతో పాటు విడుదల తర్వాత పాజిటివ్ టాక్ రావడం సినిమాకు పెద్ద ప్లస్ గా మారింది. ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ లభించడంతో థియేటర్లలో ఆక్యుపెన్సీ పెరుగుతోంది. సినిమాలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్, సీనియర్ నటులు ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో కనిపించారు. నటీనటుల ప్రదర్శన కూడా సినిమాకు అదనపు బలాన్ని అందించింది. సుమారు రూ.65 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఆ చిత్రం విడుదలకు ముందే తన ఖర్చులో ఎక్కువ భాగాన్ని రికవరీ చేసుకోవడం విశేషం. డిజిటల్, శాటిలైట్ హక్కుల ద్వారా దాదాపు రూ.48 కోట్లు రాబట్టింది. థియేట్రికల్ గా కేవలం రూ.17 కోట్లు వస్తే సరిపోతుందనే సేఫ్ జోన్ లోకి వెళ్లింది. కానీ విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.40 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి బ్రేక్ ఈవెన్ దాటింది. దీంతో డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు దక్కేలా పరిస్థితి మారింది. సినిమా ఇప్పటికే లాభాల జోన్ లోకి చేరడంతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్ గా డెకాయిట్ మారింది. ఇండస్ట్రీలో చర్చ సరైన కంటెంట్ తో పాటు స్మార్ట్ మార్కెటింగ్ స్ట్రాటజీ ఉంటే సినిమా ఎలా విజయవంతం అవుతుందో ఆ చిత్రం ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. ప్రస్తుతం ఫ్యామిలీ ఆడియన్స్, యూత్ పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండడంతో ఆ సినిమా లాంగ్ రన్ లో మంచి వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమ్మర్ సీజన్ ను సరిగ్గా ఉపయోగించుకున్న ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద మరింత భారీ విజయాన్ని నమోదు చేసే దిశగా దూసుకుపోతోంది. ఇక సినిమాకు దర్శకుడు షానియల్ డియో కాగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో యార్లగడ్డ సుప్రియ, సునీల్ నారంగ్ నిర్మించారు. కథ, స్క్రీన్ ప్లేలో అడివి శేష్ కూడా భాగస్వామ్యం కావడం విశేషం. డైలాగ్స్ ను అబ్బూరి రవి అందించగా, సినిమాటోగ్రఫీ ధనుష్ భాస్కర్, సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించారు. మొత్తానికి, కంటెంట్ పై నమ్మకం, ముందస్తు వ్యూహాలు, సరైన రిలీజ్ టైమింగ్.. అన్నీ కలిస్తే సినిమా ఎలా సక్సెస్ అవుతుందో చూపించిన టెక్స్ట్ బుక్ ఉదాహరణగా డెకాయిట్ నిలిచింది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**